# <u>పత్రికా ప్రకటన</u>

తేది.05.01.2018.

## బ్యాగ్‌లో నగదు, బంగారం దొంగిలించే నేరస్తుడు అరెస్ట్

***అతని వద్దనుండి సుమారు రూ.15 వేలు విలువైన చోరి సొత్తు స్వాధీనం***

నగర పోలీస్ కమీషనర్ గారి ఆదేశాలపై విజయవాడ నగరంలో వివిధ నేరాల నియంత్రణ మరియు నేరస్థుల కథలికలపై పటిష్టమైన నిఘా ఏర్పాటు చేసిన సిసిఎస్ పోలీసులు ది.05.01.18న వన్‌టౌన్ శివాలయం వీధిలో అనుమానాస్పదంగా తచ్చాడుతున్న ఒక వ్యక్తిని గమనించి అదుపులోకి తీసుకుని విచారించడం జరిగింది. విచారణలో నిందితుడు బ్యాగులో నగదు, బంగారం మరియు సెల్‌ఫోన్‌ను దొంగిలించినట్లు వెల్లడి కావడంతో అతన్ని అరెస్ట్ చేసి, రూ.15 వేలు విలువ చేసే 4 గ్రాముల బంగారం మరియు సెల్‌ఫోన్ స్వాధీనం చేసుకోవడం జరిగింది.

విచారణలో...విజయవాడ, పాయకాపురం, వాంబేకాలనీకి చెందిన సదుగు రాజా రెడ్డి (23) హోటళ్ళలో వంట పనిచేస్తాడు చెడువ్యసనాలకు అలవాటు పడి వంట పనిచేయగా వచ్చిన సంపాదన సరిపోక తేలికగా డబ్బులు సంపాదించాలని ఈ క్రమంలో ఒన్‌టౌన్ శివాలయం వీధిలో ఒక మహిళ బ్యాగ్‌తో నడుచుకుంటూ వెళ్ళుతుండగా అదిగమనించి నిందితుడు రద్దీగా ఉన్న ప్రదేశంలో ఆ మహిళకు అనుమానం రాకుండా బ్యాగ్ జిప్పు తీసి బ్యాగ్‌లోని బంగారం, వెండి, నగదు మరియు సెల్‌ఫోన్‌లు దొంగిలించడం జరిగింది. బాధితురాలు చూసుకునే సరికి అక్కడి నుండి జారుకున్నాడు.

పైనేరం చేసిన తరువాత మరలా విజయవాడ సత్యన్నారాయణపురం పోలీస్‌స్టేషన్ పరిధిలోని సివాజీ కేఫ్ ఏరియాలో ఒక ఇంటి వరండాలో చార్జింగ్ పెట్టిన సెల్‌ఫోన్‌ను దొంగిలించడం జరిగింది.

విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్ పరిధిలో వివిధ నేరాలను అరికట్టి నిందితులను పట్టుకునేందుకు పోలీస్ కమీషనర్ శ్రీ డి.గౌతం సవాంగ్ ఐపిఎస్ గారి ఆదేశాలపై సిసిఎస్ పోలీసు బృందాలు నగరంలో పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయడం జరిగింది. ఈ నేపథ్యంలో ది.05.01.18న వన్‌టౌన్ శివాలయం వీధిలో అనుమానాస్పదంగా తిరుగుతన్న నిందితుడుని అరెస్ట్ చేసి, రూ.15 వేలు విలువ చేసే 4 గ్రాముల బంగారం మరియు సెల్‌ఫోన్‌ను స్వాధీనం చేసుకోవడం జరిగింది.

--xx--